**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.13.05.2018.**

## రెటినోబ్లాస్టోమా అవగాహనపై నడక కార్యక్రమము

ది.13.05.2018వ తేది విజయవాడ తాడిగడపలోని ఎల్.వి ప్రసాద్ కంటి హాస్పటల్ వారు నిర్వహించిన రెటినోబ్లాస్టోమాపై అవగాహన కల్పిచేనిమిత్తం నడక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ హజరయ్యారు.

ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్ధేశ్యం ఏమనగా రెటినోబ్లాస్టోమా అనేది బాల్యంలోని అత్యంత సాధారణ కంటి క్యాన్సర్. ఈ వ్యాధి మూడు సంవత్సరాలలోపు చిన్న పిల్లల్లో సాధారణంగా సంభవిస్తుంది. ప్రతి సంవత్సరం 8000 రకాల కొత్త కేసులు నమోదయ్యాయి, వీటిలో 1200 నుంచి 1400 కేసులు భారతదేశంలో ఉన్నాయి అని గుర్తిండం జరిగింది. ఇద సాదరణంగా పిల్లల దృష్టిలో కంటి క్యాన్సర్ (రెనినోబ్లాస్టోమా) యొక్క ప్రారంభ గుర్తింపుకు ప్రజలకు అవగాహన కల్పించటానికి, దానికి తగిన చికిత్స చేయుట వలన మీ పిల్లల దృష్టి కంటి మరియు జీవతాన్ని కాపాడుకోవచ్చు. రెటినోబ్లాస్టోమా యొక్క అత్యంత సాధారణ ప్రదర్శనలు ల్యుకోకోరియా (తెల్ల పసి పిల్లల రిప్లెక్స్) మరియు స్ట్రాబిస్మస్ (వైవిధ్య కన్ను) ఉన్నాయి. రిటినోబ్లాస్టోమా అనేది ముందుగానే గుర్తించబడి, సరిగ్గా చికిత్స చేస్తే క్యాన్సర్‌ను త్వరిత గతిన నిర్మూలించుకోవచ్చు. ప్రస్తుతం ఎల్.వి ప్రసాద్ హాస్పటల్‌లో రెటినోబ్లాస్టోమా చికిత్స కోసం ఫోకల్ లేజర్ మరియు శస్త్రచికిత్సతో సహా పలు చికిత్స అందిస్తున్నారు.

ఈ సందర్భంగా ఎల్.వి ప్రసాద్ కంటి హాస్పటల్ వారు రెటినోబ్లాస్టోమా గురించి ప్రజలకు అవగాహన కల్పించు నిమిత్తం ఈ రోజు ఉదయం 8 గంటలకు ఎల్.వి ప్రసాద్ హాస్పటల్ నుండి తాడిగడప సెంటర్ వరకు నడక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ గారు, ఎల్.వి ప్రసాద్ హాస్పటల్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కిరణ్ కుమార్ గారు మరియు హాస్పటల్ సిబ్బంది తదితరు పాల్గోన్నారు.

-- xx --